# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 148 ప్రకాశం, శుక్రవారం 27- 02 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు


98497 07349


## స్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమము




క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం, కందుకూరు రూరల్ మండలంలోని పలుకూరులో పొడి చెత్త నిర్వహణలో భాగంగా స్వచ్ఛ రథము ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి కొండలరావు, గ్రామ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## 27వ పొగాకు బోర్డు ఏఎస్ గాఅట్లూరి శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:పొగాకు వేలం కేంద్రం నూతన వేలం సూపరింటెండెంట్‌గా టంగుటూరు నుంచి బదిలీ అయ్యి ఇక్కడ అట్లూరి శ్రీనివాసరావు గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యాపారులకు పలు కీలక సూచనలను చేశారు.

అక్రమ క్రయవిక్రయాలు నిషిద్ధంపొగాకు బోర్డు వేలం కేంద్రం వెలుపల ఎటువంటి అనధికారిక లేదా అక్రమ ఎఫ్.సి.వి పొగాకు కొనుగోళ్లు, అమ్మకాలు జరపరాదని ఆయన హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.దళారులను నమ్మవద్దు: రైతులు పొగాకు విక్రయాల విషయంలో మధ్యవర్తులను లేదా దళారులను నమ్మి మోసపోవద్దని, నేరుగా వేలం కేంద్రం ద్వారానే పారదర్శకమైన లావాదేవీలు జరుపుకోవాలని కోరారు.కోల్డ్ స్టోరేజ్ నిబంధనలు: పొగాకు బేళ్లను కోల్డ్ స్టోరేజీలలో భద్రపరుచుకోవాలనుకునే వారు తప్పనిసరిగా పొగాకు బోర్డు నుండి అధికారికంగా ట్రాన్సిట్ పర్మిట్ పొందాలని సూచించారు. అనుమతి లేకుండా నిల్వ చేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.పొగాకు సాగుదారులు బోర్డు నిబంధనలకు సహకరించి, నాణ్యమైన పొగాకుకు సరైన మద్దతు ధర పొందేలా కృషి చేయాలని ఆయన కోరారు.

## మాజీ సీఎం జగన్ కలిసిన వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కు విచ్చేసిన మాజీ ముఖ్య మంత్రి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిను మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా జగన్ కు పూల బొకేను ఆయన అందజేశారు.

## సభ్యత్వాలను నమోదు చేయాలి..

### తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొల్లిశెట్టి సత్యనారాయణ



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,నియోజకవర్గంలో జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని ఘనంగా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ పరిశీలకుడు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి సత్యనారాయణ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో అత్యధిక ఉద్యమ సభ్యత్వాలను నమోదు చేయాలని గా ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నేను పార్టీలో ఒక కార్యకర్తల నా జీవితాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే అయ్యాను అంటే దానికి నా దైవం పవన్ కళ్యాణ్ కారణమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కొంతమంది ఇప్పటికీ పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులను ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు ఎవరైనా సరే నోటికొచ్చినట్లుగా పవన్ కళ్యాణ్ పై మాట్లాడితే చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. కందుకూరు నియోజకవర్గం లో జనసేన పార్టీలో గ్రూపులు ఏర్పాటు చేసి ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరిస్తూ ఉంటే చూస్తూ ఊరుకునేది లేదు అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఉద్యమి సభ్యత్వ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గకి పరిశీలక రాలుగా రాయపాటి అరుణనీ నియమిస్తున్నానని ఆయన అన్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో కందుకూరు నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు అయ్యేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని ఆయన అన్నారు.


## విద్యార్థులకు సులభరీతిలో బోధించాలి..

### ఎం ఈ ఓ నాగ కుమార శర్మ.



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,బోధన అభ్యసన సామాగ్రి ఉపయోగించి విద్యార్థులకు సులభరీతిలో పాఠ్యాంశాలు అర్థమయ్యే రీతిలో బోధించాలని మండల విద్యాశాఖ అధికారి నాగ కుమార శర్మ తెలిపారు.. కందుకూరు మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ ఇస్కాల వారి వీధి వార్షిక తనిఖీలో భాగంగా ప్రార్థన సమావేశంలో పాల్గొన్న అనంతరం విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పరిశీలించడం జరిగింది.. అనంతరం పాఠశాలలోని ఒకటి నుండి ఐదు తరగతులకు విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయుల మోడల్ లెసన్ ను పరిశీలించారు.. విద్యార్థుల సామర్థ్యాలు, పాఠశాలలో నిర్వహిస్తున్న 75 రోజుల పునాది అక్షరాస్యత కార్యక్రమము అమలుతీరు విద్యార్థుల రాత పుస్తకములు ,పాఠ్య పుస్తకములు పరిశీలించారు.. పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణ పరిశీలించడమైనది.. ఏజెన్సీ నిర్వాహకులకు సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. పాఠశాల నిర్వహణ గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దివి కోటేశ్వరరావును, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బందికి కొన్ని సూచనలు చేయడమైనది.. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దివి కోటేశ్వరరావు ఇన్స్పెక్షన్ ప్యానల్ సిబ్బంది ఏవి రావు, కొండప నాయుడు, లక్ష్మీనరసింహం, పివి రమేష్, వెంకటేశ్వర్లు మరియు పాఠశాల ఉపాధ్యాయులు అరీఫ్, నాగకుమారి, మెర్సీ ఫ్లోరెన్స్ బ్రహ్మయ్య విలీన విద్య ఉపాధ్యాయులు కోటేశ్వరరావు , సిఆర్ఎంటిలు ప్రతిభ, కిరణ్ పాల్గొన్నారు.

## మాలెం వారి నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన.. దద్దాల



పామూరు, ఫిబ్రవరి 26, క్రైం కౌంటర్ పామూరు మండలం దూబగుంట పంచాయతీ వెంకటాపురం గ్రామంలో మాలెం రమణారెడ్డి – తిరుపతమ్మ ల నూతన గృహప్రవేశ వేడుకకు కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహం మీకు సుఖ, సంతోషాలను, సిరిసంపదలను మరియు ప్రశాంతతను ప్రసాదించాలని కోరుకుంటూ,కొత్త ఇంట్లోకి అడుగుపెడుతున్న రమణారెడ్డి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందుల శ్రీనివాసుల రెడ్డి, రాష్ట్ర పార్టీ గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,మాలెం అంజిరెడ్డి, కోటపాటి వెంకటస్వామిరెడ్డి, కందుల శివరామిరెడ్డి, బత్తుల మస్తాన్ రెడ్డి, రేగలగడ్డ నాగరాజు,మాలెం రత్నారెడ్డి, కాకు ఆదినారాయణ, చెరుకుల వెంకటరెడ్డి,చెరుకుల మాలకొండారెడ్డి, కోటపాటి రమణారెడ్డి, చింతలపూడి మల్లికార్జున, ముడియాల అనంతరెడ్డి,ఉడుముల మధుసూదన్ రెడ్డి, షేక్ నాగూర్ బాష, సూరిపోగు నారాయణ, మితికాల బాలకృష్ణ,మాలెం చలపతి,మాలెం కిరణ్,చెరుకుపల్లి శ్రీనివాసులు,మాలెంశివారెడ్డి, కోరే శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమం





ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి, టంగుటూరు మండలంలోని తూర్పునాయుడుపాలెం సమీపంలోని శివపురం రోడ్డు లోదామచర్ల వెంకట సుబ్బయ్య కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, మాజీ శాసనసభ్యులు లిపోతుల రామారావులతో కలిసి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్‌గా శ్రీనివాసరావు

క్రైం కౌంటర్ న్యూస్ : ఏలూరు టూటౌన్, ఫిబ్రవరి 26:ఏలూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా 12వ డివిజన్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగర పా లక సంస్థ కార్యాలయంలో గురువారం మేయర్ నూర్జహా న్ అధ్యతన జరిగిన పాలక మండలి సమా వేశంలో డిప్యూటీ మేయర్‌గా ఆయనను మాజీ డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు ప్రతిపాదించగా కార్పొరేటర్ తంగిరాల అరుణ బలపరిచారు. సభ్యులు మద్దతు ప్రక టించడంతో ఎన్నికల ప్రత్యేకాధికారి విశ్వేశ్వరరావు డిప్యూ టీ మేయర్‌గా శ్రీనివాసరావును ప్రకటించారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ నగరాభివృద్ధే ధ్యేయంగా, పార్టీలకతీతంగా పనిచేయాలని హితవు పలికారు. కమి షనర్ భానుప్రతాప్, ఇడా చైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పార్థసార?థి, టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకట రత్నం, కోఆప్షన్ సభ్యుడు పెదబాబు, అడిషనల్ కమిషన ర్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి పాల్గొన్నారు.

## గోనుగుంట్ల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యేలు అన్నా,ఉడుముల



**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....** కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం నందు గోనుగుంట్ల శ్రీనివాసులు,మాధవి గార్ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన తన్మయి,మణిదీప్ గార్లను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ,కంభం మాజి శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి , మరియు తదితర నాయకులు పాల్గొన్నారు...

## పేకాట రాయులకు కౌన్సిలింగ్



**గుడ్లూరు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట కేసులలో ఉన్న ముద్దాయిలు పేకాట ఆడుతున్నారని అనుమానంగా ఉన్న వ్యక్తులను పోలీస్ స్టేషన్ పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, వారి మీద బైండోవర్ కేసు నమోదు చేసి అశుభ్రంగా ఉన్న ప్రాంతాలను వారితో శుభ్రం చేయించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన యెడల వారి మీద కేసులను నమోదు చేసి జైలుకు పంపించారు. ఎవరికైనా అలాంటి సమాచారం ఉంటే పేర్లను గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## బాధితులకు మెరుగైన వైద్యం



**క్రైం కౌంటర్ న్యూస్ :** అరసవల్లి/అర్బన్, ఫిబ్రవరి 26 శ్రీకాకుళంలో డయేరియా నివారణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పకడ్బందీ చర్యలు చేపట్టారు. డయేరియా ప్రబలిన మంగువారితోట, కాకివీధి, దమ్మలవీధి, గోల్కొండరేవు రోడ్ ప్రాంతాల్లో 50 ప్రత్యేక బృందాలతో అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇంటింటా వివరాలు సేకరించి.. చిన్నపాటి లక్షణాలు ఉన్నా ఆస్పత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు. శ్రీకాకుళంలోని 38, 39, 41 డివిజన్లకు చెందిన పలువురు డయేరియా బాధితులు కిమ్స్, జెమ్స్, రిమ్స్, మెడికవర్, శశిధర్ తదితర ఆస్పత్రుల్లో చికిత్స పొందారు. ఇప్పటికే చాలామంది కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. మరికొంతమందికి ఇంటివద్దే వైద్యసిబ్బంది సేవలు అందిస్తున్నారు. అలాగే డయేరియా బాధితుల కోసం ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశారు. ట్యాంకర్ల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ పనులు చేపడుతున్నారు. మరోవైపు కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యే, కలెక్టర్, ఇతర అధికారులు డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ.. బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పిస్తున్నారు.

20 బృందాలతో నీటి నమూనాల సేకరణ.. శ్రీకాకుళంలో 10 మంది సభ్యుల గల 20 బృందాలతో గత నాలుగు రోజులుగా నీటి నమూనాలను సేకరిస్తున్నారు. దమ్మలవీధి, మంగువారితోట, కాకివీధి, గుడివీధికి సంబంధించి 5662 గృహాలు ఉన్నాయి. ఇందులో 2152 మందికి కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వీరి దగ్గర నుంచి నీటి నమూనాలను సేకరించి విశాఖపట్నంలోని ల్యాబ్‌కు పరీక్షలకు పంపిస్తున్నారు. వీటి నివేదిక వచ్చిన వెంటనే కారణాలను విశ్లేషించి తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు

## అసెంబ్లీ క్రీడా మహోత్సవంలో పాల్గొన్న - ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు




**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**అసెంబ్లీ క్రీడా మహోత్సవం – ఆటవిడుపు కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే లిఇంటూరి నాగేశ్వరరావు పలు పోటీలకు హాజరయ్యారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పోటీలను వీక్షిస్తూ సందడి చేశారు. నిత్యం ప్రజా సమస్యలు, బిజీ షెడ్యూల్స్ మధ్య ఇలాంటి ఉల్లాసమైన కార్యక్రమాల్లో పాల్గొనటం ఎంతో ఆనందాన్నిచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి.. లేబర్ ఇన్స్పెక్టర్ పి.సుజాత

– స్కందపురి ఆగ్రో మెకానికల్ ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,** ప్రభుత్వ పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు లేబర్ ఇన్స్పెక్టర్ పి సుజాత అన్నారు. గురువారం స్కందపురి ఆగ్రో మెకానికల్ ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు సందర్భంగా సుమారు 150 మంది కందుకూరు లేబర్ ఇన్స్పెక్టర్ ను వారి కార్యాలయము నందు ఆమెను కలిసి వారి యూనియన్ పేరును నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్మికుడు తప్పనిసరిగా ఈశ్రం, పి ఎం ఎస్ వై లో పేరు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈశ్రం లో పేరును ఒకసారి నమోదు చేసుకుంటే ప్రమాద బీమా ఒక లక్ష రూపాయలు, ఒకవేళ కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి మూడు లక్షల రూపాయలు వస్తాయని ఆమె తెలిపారు. అదేవిధంగా పి ఎం ఎస్ వై పథకంలో చేరి 60 ఏళ్లు వచ్చే వరకు ప్రభుత్వం వారు సూచించిన మొత్తాన్ని చెల్లించిన యడలా 60 సంవత్సరాల నుంచి జీవితాంతం ప్రతినెల 3000 పెన్షన్ వస్తుందని ఆమె తెలిపారు. అనంతరం లేబర్ ఇన్స్పెక్టర్ ను యూనియన్ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కందపురి ఆగ్రో మెకానికల్ ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పీలా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నూకల వెంకట సుబ్బారావు, కోశాధికారి గొర్రెపాటి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ షేక్ హాజీ భాష, వైస్ ప్రెసిడెంట్ షేక్ అరీఫ్ జాయింట్ సెక్రెటరీ మద్దసాని కొండయ్య కో ట్రెజరర్ పర్వేజ్ సద్దాం, వీరితోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కారిశీచాలి..బిటిపి





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం చేయాలని బిటిఏ రాష్ట్ర పిలుపులో భాగంగా రాష్ట్ర పిలుపులో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజా బాబు,డీఈఓ రేణుకలను కలసి గురువారం వినతిపత్రం ను అంద జేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ అబ్దుల్లా కే. దేవ సహాయం తో పాటు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మోహన్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ రావు డివిజన్ అధ్యక్షులు మందూరి రమణయ్య నాయకులు కృష్ణమూర్తి,జ్వాల రామయ్య, కొండలరావు,అంజయ్య, తిరుపతిస్వామి, కొండలరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలనుత్వరితగతిన పూర్తి చేయాలి మాజీ శాసన సభ్యులు .

### వైసీపీ ఇన్చార్జి బుర్రా మధు సూదన్ యాదవ్



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధు సూదన్ యాదవ్ వైస్సార్సీపీ కార్యాలయం లో గ్రామ కమిటీల సమావేశము గురువారంజరిగింది. కందుకూరు టౌన్, కందుకూరు రూరల్,లింగసముద్రం, వలేటివారిపాలెం,గుడ్లూరు,ఉలవపాడు ముఖ్య నాయకులు తో చర్చించి తొరగతిన మిగిలిన కమిటీలను పూర్తి చేయాలని వైస్సార్సీపీ నాయుకులు తో చర్చించడం జరిగింది . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూకష్టపడ్డ ప్రతి నాయుకునికి, కార్యకర్తలకు ,రాబోయే రోజులాల్లోమేలుజరుగుతుందన్నారు . పార్టీకోసం పనిచేసిన వారిని గుర్తించి వారికి కమిటీలల్లో స్థానం కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలువ పనులకు సిద్ధం జిల్లాలో రూ.50 కోట్లతో ప్రతిపాదనలు

**క్రైం కౌంటర్ న్యూస్ :** జలవనరుల శాఖలో వేసవి పనులకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. పశ్చిమ డెల్టా పరిధిలో రూ. 50 కోట్లు విలువైన పనులు చేపట్టాలని ప్రణాళిక చేశారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నీటి సంఘాల నుంచి మార్చి మాసాంతం వరకు వచ్చే ప్రతిపాదనలను కూడా ప్రభు త్వానికి సమర్పించేందుకు జిల్లా జల వన రుల శాఖ అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఈ ఏడాది వేసవిలో తూడు, గుర్రపు డెక్క తొలగింపుతో పాటు పూడిక తీత పనులను చేపట్టాలని సంకల్పించారు. షట్టర్లు, స్లూయిస్‌లు, లాకుల మరమ్మతులకు ప్రతి పాదనలు రూపొందించారు. పంటకాలువలకు రూ. 25 కోట్లు, మురుగు కాలువలకు మరో రూ. 25 కోట్లతో పనులు నిర్వహించేలా ప్రణాళిక చేశారు. ప్రభుత్వం ఇచ్చే నిధులపైనే పనులు ఆధారపడనున్నాయి. గత ఏడాది పంపిన ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం అప్పట్లో 50 శాతం నిధులను మాత్రమే కేటాయించింది. వాటితోనే పనులు చేపట్టారు. ఈ ఏడాది వేసవిలో ప్రభుత్వమే ముందస్తుగా ప్రతి పాదనలు పంపాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు అంచనాలు వేశారు. నీటి సంఘాలు కోరిన పనులకు అంచ నాలు వేసి ప్రభుత్వానికి సమర్పించారు.

అన్ని పనులు రూ.10 లక్షల లోపే

ప్రభుత్వం వేసవి పనులకు అను మతులు జారీ చేయడంలో జాప్యం జరుగు తోంది, టెండర్ల ప్రక్రియ చేపడితే మరింత కాలవ్యవధి అవసరం కానుంది. వర్షాలు కురిస్తే పూడిక తీత పనులు ఇబ్బంది కరంగా మారనున్నాయి. దీనిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం నామినేషన్‌పై పనులు కేటాయించే విలువను పెంచింది. గతంలో రూ. 5లక్షల వరకు నామి నేషన్‌పై పనులు కేటాయించేవారు. ఈ ఏడాది దానిని రూ. 10 లక్షలకు పెంచారు. అందుకు తగ్గట్టుగానే జిల్లా అధికారులు ప్రతిపాదనలు చేస్తున్నారు. పనుల నిడివి తగ్గిస్తున్నారు. నామినేషన్ కేటాయింపులకు అనుగుణంగానే రూ.10 లక్షల లోపు పను లను గుర్తిస్తున్నారు. పెద్ద పనులు అయితే విభజిస్తున్నారు.



మొత్తంపైన నామినేషన్ పద్ధతిలో పనులు మంజూరు చేయను న్నారు. నీటి సంఘాల ఆధ్వర్యంలోనే నిర్వహించేలా సన్నాహాలు చేస్తున్నారు.

టెండర్‌లకు స్వస్తి

గడచిన వేసవిలో మంజూరు చేసిన పనులను మార్చి మాసాంతం వరకు చేపట్టనున్నారు. ముఖ్యంగా తూడు, గుర్రపు డెక్క పనులను నిర ంతరం చేపట్టాల్సి ఉంటుంది. రైతులకు సాగునీటి సరఫరాలో అవరోధాలు లేకుండా, ముంపు బెడద నుంచి గట్టెక్కించే పనులను ఏడాది పొడవునా చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాతే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుంది. గడచిన వేసవిలో ప్రాజెక్ట్ కమిటీలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు అధికంగా పనులు నిర్వహించారు. నీటి వినియోగదారుల సంఘాలు సైతం తమ పరిధిలో పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపాయి. ఈ సారి వేసవిలోనూ నీటి సంఘాలు పనులు చేపట్టాలన్న తలంపుతో ఉన్నాయి.

# 500 కోట్ల విలువైన భూముల్ని ప్రైవేటుపరం చేసే పన్నాగం




**తిరుపతి శెట్టిపల్లి ఎస్టేట్ భూముల్లోని 40 ఎకరాలపై ప్రైవేటు వ్యక్తుల కన్ను**
**పట్టాల ప్రతిపాదనలు తిరస్కరించిన జేసీ**
**సెటిల్‌మెంట్ డైరెక్టర్ వద్ద అప్పీలు**
**తప్పుదోవ పట్టించేలా ఓ అధికారి ఫైలు**
**జేసీ ఉత్తర్వులు తిరస్కరించేలా ప్రతిపాదనలు**
**చివరి నిమిషంలో గుర్తించిన ఉన్నతాధికారి**
**బాధ్యుడిపై సస్పెన్షన్‌కు చర్యలు**
**అడ్డుకునేలా మరో అధికారి బేరసారాలు**

**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 26** 'ఏడాదిలో రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తా.. ప్రజల ఆస్తులు, భూములకు జవాబుదారీగా ఆ శాఖ ఉండేలా చేస్తా' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు కొంతకాలంగా చెబుతున్నారు. ఈ దిశగా సంస్కరణలు చేపట్టారు. కానీ అవినీతి, అడ్డగోలు అక్రమాలకు అలవాటు పడిన కొందరు అధికారులు ప్రభుత్వ ప్రయోజనాలను, విలువైన భూములను పణంగా పెడుతూనే ఉన్నారు. తిరుపతి రూరల్ మండలంలో శెట్టిపల్లి గ్రామం ఉంది. ఇది ఒకప్పుడు ఎస్టేట్ విలేజ్. తిరుపతి పట్టణానికి అతి సమీపంలో ఉంది. ఇక్కడ ఎకరా కనీసం రూ.12-15 కోట్ల పైమాటే. ఇక్కడ 380 ఎకరాలకు పైగా భూములపై వివాదం ఉంది. 1948లో ఎస్టేట్‌ల రద్దు చట్టం వచ్చింది. దీని ప్రకారం ఈ గ్రామంలో ఎస్టేట్ భూముల్లోని సాగుదారులను గుర్తించి రైత్వారీ పట్టాలు ఇవ్వాలి. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ సెటిల్‌మెంట్ అధికారి. రాష్ట్రస్థాయిలో సర్వే, సెటిల్‌మెంట్ కమిషనర్ ఉంటారు. జిల్లా స్థాయిలో సెటిల్‌మెంట్ అధికారి ఇచ్చే ఆదేశాలు రైతులకు నచ్చకపోతే రాష్ట్రస్థాయిలో సెటిల్‌మెంట్ కమిషనర్ వద్ద అప్పీల్ చేసుకోవాలి. ఇదీ చట్టం చెబుతున్న విధానం. 45 ఏళ్లుగా ఇక్కడి భూములపై వివాదం నడుస్తోంది. ఎస్టేట్ భూముల్లో సాగుచేసుకుంటున్న వారికి రైత్వారీ పట్టాలు ఇవ్వాలని, నివాస స్థలాలు ఏర్పాటు చేసుకున్న వారికి ఇంటిపట్టాలు ఇవ్వాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే కొన్ని కేసుల్లో రియల్ ఎస్టేట్ మాఫియా, ప్రైవేటు వ్యక్తులు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి రైత్వారీ పట్టాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఇలాంటి కేసులను పక్కనపెట్టి, నిజంగా రైతుల సాగులో ఉన్న భూములను సెటిల్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తిరుపతి కలెక్టర్, ఇతర అధికారుల చొరవతో ఈ ఏడాది జనవరిలో ఓ కొలిక్కి తీసుకొచ్చారు. సంక్రాంతి నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అర్హులైన రైతులకు పట్టాలు, రెండు సెంట్లు చొప్పున నివాస స్థలాల పట్టాలు ఇప్పించారు. ఇందులో 225.42 ఎకరాలు రైతులకు, 90 ఎకరాలు ప్రభుత్వానికి, 65 ఎకరాలు తుడాకు ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు సెటిల్‌మెంట్ కమిషనర్ వద్ద పెండింగ్‌లో ఉన్న అనేక కేసులను పరిష్కరించారు. సెటిల్‌మెంట్ కమిషనర్ వద్ద మరో 40 ఎకరాలకు సంబంధించి కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి విలువ 500 కోట్లు ఉంటుంది.

40 ఎకరాలు కొట్టేసేందుకు ప్లాన్

పెండింగ్‌లో ఉన్న 40 ఎకరాలకు సంబంధించి పట్టాలు కోరుతూ ప్రైవేటు వ్యక్తులు దాఖలు చేసిన పిటిషన్‌లను జిల్లా సెటిల్‌మెంట్ అధికారిగా జే సీ గతంలోనే తిరస్కరించారు. జేసీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ప్రైవేటు వ్యక్తులు అమరావతిలోని సర్వే, సెటిల్‌మెంట్ కమిషనర్ వద్ద అప్పీల్ చేశారు. అయితే ఓ అధికారి ప్రైవేటు వ్యక్తులతో మిలాఖత్ అయ్యారు. ముందస్తుగా బేరసారాలు చేసుకున్నారు. దీంతో 40 ఎకరాల కేసులో తిరుపతి జేసీ ఉత్తర్వులను 'అడ్మిట్'కు బదులుగా, 'రిజెక్ట్' (తిరస్కరించడం) అని రాసి ఫైలును తయారు చేసి సెటిల్‌మెంట్ కమిషనర్ ఆమోదం కోసం పంపించారు. అప్పటికే కొన్ని కీలక ఫైళ్లపై సెటిల్‌మెంట్ కమిషనర్ కూర్మనాథ్ సంతకాలు చేశారని తెలిసింది. అయితే వాటి మధ్యలో తిరుపతి శెట్టిపల్లి ఎస్టేట్ భూముల ఫైలు ఉండటం, అందులో జేసీ ఉత్తర్వులను రిజెక్ట్ చేయాలనే ప్రతిపాదనలు ఉండటాన్ని పరిశీలించి సంతకాలు ఆపేశారు.

సస్పెన్షన్‌ను అడ్డుకునేందుకు మంత్రాంగం

ఎస్టేట్ భూముల విషయంలో ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా ఆదేశాలు ఇచ్చేలా ఫైలు ప్రతిపాదనలు పంపించిన అధికారిని సస్పెండ్ చేయడానికి ఫైలు సిద్ధం చేయాలని సర్వే, సెటిల్‌మెంట్ కమిషనర్ కూర్మనాథ్ ఆదేశించారని తెలిసింది. అయితే తప్పు చేసిన వ్యక్తిని కాపాడేందుకు మరో కీలక అధికారి మంతనాలు ప్రారంభించారని తెలిసింది. ప్రభుత్వ స్థాయిలో పెద్దలతో మాట్లాడి సస్పెన్షన్‌ను ఆపేస్తామని బేరసారాలకు దిగినట్లు సమాచారం. క్రమశిక్షణా చర్యల ఫైలు సర్వే, సెటిల్‌మెంట్ కమిషనర్‌కు పంపకుండా అడ్డుపుల్ల వేసినట్లు తెలిసింది. ఇటు ప్రభుత్వ, అటు రైతుల ప్రయోజనాలతో ముడిపడిన కేసులో ఓ అధికారి నిర్భీతిగా సెటిల్‌మెంట్ కమిషనర్‌ను తప్పుదోవపట్టించాలనుకోవడం, ప్రైవేటు వ్యక్తులకు మేలు చేయాలనుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# రసవత్తరంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆటల పోటీలు

## పురుషుల టీంలో క్రికెట్ ఆడిన గ్రీష్మ, సవిత నేటితో పోటీల ముగింపు



**క్రైం కౌంటర్ న్యూస్ :** విజయవాడ, ఫిబ్రవరి 25 అసెంబ్లీలో ప్రతిపక్షంతో అధికారపక్షం తలపడుతుంది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మంత్రులతో మంత్రులు తలపడ్డారు. ఒకరిపై ఒకరు విజయం సాధించడానికి పట్టుదలను ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆటలపోటీలు బుధవారం రసవత్తరంగా సాగాయి. క్రికెట్, టెన్నికాయిట్, త్రోబాల్ పోటీల్లో మంత్రులతో మంత్రులు తలపడ్డారు. మంత్రి సవిత, ఎమ్మెల్సీ గ్రీష్మ పురుషుల క్రికెట్ జట్టులో కాసేపు ఆడి అలరించారు. గురువారం సాయంత్రంతో ఈ ఆటల పోటీలు ముగుస్తాయి.

సత్యకుమార్ బంతి - పల్లా ఫోర్

మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జట్ల మధ్య క్రికెట్ తొలి మ్యాచ్ జరిగింది. సత్యకుమార్ జట్టు బౌలింగ్ చేసింది. మంత్రి వేసిన బాల్‌ను పల్లా ఫోర్ కొట్టడంతో ప్రాంగణంలో కూర్చున్న టీడీపీ ఎమ్మెల్యేలు తమ కెప్టెన్ (టీడీపీ అధ్యక్షుడు) ఫోర్ కొట్టాడంటూ కేరింతలు కొట్టారు. మైక్‌లో పెద్దగా అరుపులు, కేకలు వేశారు. పల్లా జట్టు పది ఓవర్లకు 69 పరుగులు చేసింది. సత్యకుమార్ జట్టు 70 పరుగులు చేసి విజయం సాధించింది.

'కావలి' కేకలు.. నవ్వుల పూలు!

ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ సందడి స్టేడియంలో ఎక్కువగా కనిపించింది. సత్యకుమార్ , పల్లా శ్రీనివాసరావు జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్‌ను తిలకిస్తూ వ్యాఖ్యానం చేశారు. మైకులో జై బాలయ్య అంటూ కేకలు వేశారు. పల్లా జట్టులో సభ్యురాలిగా క్రికెట్ ఆడారు. ఉత్తరాంధ్ర యాసలో వ్యాఖ్యానం చేసి స్టేడియంలో నవ్వులు పూయించారు. నువ్వు పాడు గజాలా... రవితేజ చిత్రంలోని డైలాగ్ ఇది. ఇదే డైలాగ్‌తో కావలి గ్రీష్మ నవ్వులు కురిపించారు. క్రికెట్ మ్యాచ్ జరుగుతున్నప్పుడు తోటి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో గ్రౌండ్‌లో కూర్చున్న ఆమె 'పాటలు పెట్టు గజాలా... ముందు బాలయ్య పాటలు పెట్టు. తర్వాత పవన్ పాటలు పెట్టు' అని సౌండ్ సిస్టం ఆపరేటర్‌ను ఉద్దేశించి అనడంతో నవ్వుల పూలు విరిశాయి

పోటాపోటీగా వ్యాఖ్యానాలు

ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వ్యాఖ్యానాలు సరద సరదాగా సాగాయి. మంత్రి కొల్లు రవీంద్ర స్టేడియంలోకి వస్తుండగా ఆయనకు వ్యాఖ్యాతలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు విజయకుమార్, రాధాకృష్ణ, బొజ్జల సుధీర్‌రెడ్డి పోటీపడి వ్యాఖ్యానాలు చేశారు.

కటౌట్ చూసి కొన్ని నమ్మాలి డూడ్!

క్రికెట్ మ్యాచ్ జరుగుతున్నప్పుడు మ్యాచ్ ఫిక్సింగ్‌లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే విజయకుమార్ వ్యాఖ్యానించారు. దీనికి మంత్రి కొల్లు రవీంద్ర తాను అలా కనపడుతున్నానా అని కౌంటర్ వేశారు. డిప్యూటీ స్పీకర్ ఈ విషయాన్ని తేల్చాలన్నారు. అప్పుడు కటౌట్ చూసి కొన్నికొన్ని నమ్మాలి డూడ్ అనడంతో అంతా ఒక్కసారిగా నవ్వుకున్నారు.

త్రోబాల్‌లో హోం విజయం త్రోబాల్ పోటీల్లో మంత్రులు అనిత, గుమ్మడి సంధ్యారాణి జట్ల మధ్య ఆట ఉత్కంఠగా సాగింది. చివరికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి జట్టుపై హోంమంత్రి అనిత జట్టు ఏడు పాయింట్ల తేడాతో విజయం సాధించింది

# అమరావతి క్రీడా మైదానంలో అపశృతి, క్రికెట్ ఆడుతూ గాయపడ్డ రఘురామకృష్ణరాజు



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 26** శాసనసభలో వాడివేడి చర్చలతో కనిపించే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇప్పుడు అమరావతి క్రీడా మైదానంలోనూ అదే దూకుడు ప్రదర్శిస్తున్నారు. గెలుపు కోసం హోరాహోరీగా తలపడుతూ ముగ్గురు కీలక ప్రజాప్రతినిధులు గాయపడ్డారు. ఈ ఘటనలతో క్రీడాపోటీల్లోనూ రాజకీయ వేడి కనిపిస్తోందని చర్చ జరుగుతోంది. బుధవారం జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ఉపసభాపతి రఘురామకృష్ణరాజు బ్యాటింగ్ చేస్తూ గాయపడ్డారు. పరుగు తీసే క్రమంలో రనౌట్ నుంచి తప్పించుకోవడానికి క్రీజులోకి డైవ్ చేయబోయి అదుపుతప్పారు. దీంతో శరీర బరువు మొత్తం ఎడమ భుజంపై పడటంతో మణికట్టు, బొటనవేలికి గాయాలయ్యాయి. వెంటనే మైదానంలో ప్రథమ చికిత్స అందించినా నొప్పి తగ్గకపోవడంతో ఆయనను మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నేడు ఆయన హైదరాబాద్ వెళ్లనున్నట్లు సమాచారం. మరోవైపు, మంగళవారం రాత్రి ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన కబడ్డీ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ పోటీల్లో ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గాయపడ్డారు. ప్రత్యర్థి ఆటగాళ్లను పట్టుకునే ప్రయత్నంలో కింద పడటంతో పార్థసారథి పాదానికి గాయమైంది. అదే సమయంలో కంచర్ల శ్రీకాంత్‌కు భుజం వద్ద కాలర్ బోన్ ఫ్రాక్చర్ అయినట్లు వైద్యులు తెలిపారు.



# ఎమ్మెల్యేల పనితీరు పరువాలేదు..

**క్రైం కౌంటర్ న్యూస్ :** కర్నూలు, ఫిబ్రవరి 26 జిల్లాలో మంత్రి టీజీ భరత్ సహా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీల పనితీరు పర్వాలేదు. ఇంకా మెరుగ్గా రాణించాలి. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. పనితీరు మరింత మెరుగు పరుచుకోవాలని సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు దిశా నిర్దేశం చేశారు. బుధవారం అమరావతిలో జిల్లా ప్రజాప్రతినిధులు, నియో జకవర్గ ఇన్‌చార్జిలతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు, గౌరు చరిత, బీవీ జయనాగేశ్వరరెడ్డి, డా.పార్థసా రథి, ఆలూరు, మంత్రాలయం ఇన్‌చార్జిలు వైకుంఠం జ్యోతి, మాధవరం రాఘవేంద్ర రెడ్డిలు హాజరయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్, సంక్షేమ పథకాల పంపిణీలో ఎమ్మెల్యేలు పాల్గొనడం, నిత్యం ప్రజల్లో ఉండటం, మీడియా, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పాల్గొనడం, నెలలో ప్రజల మధ్య ఎన్నిరోజులు ఉంటారు.. వంటి అంశాలపై ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం చంద్రబాబు షీల్డ్ కవర్ నివేధికలు అంద జేశారు. ప్రస్తుతానికి పనితీరు పర్వాలేదని, ఇంకా మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారికి సూచిం చారు. నిర్లక్ష్యం చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రత్యామ్నా యం చూసుకోవాల్సిందంటూ సున్నితంగా హెచ్చరికలు జారీ చేసిన ట్లు తెలిసింది. ప్రజాప్రతినిధుల పనితీరుపై సీఎం చంద్ర బాబు ఇచ్చిన షీల్డ్ కవర్‌లలో తమ పనితీరును చూసుకుని కొందరు ఎమ్మెల్యేలు సంతోషపడితే.. ఆఖరి స్థానంలో ఉన్నవా రు లోలోన మదనపడినట్లు తెలుస్తుంది. మంత్రి టీజీ భరత్ పనితీరులో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నట్లు తెలుస్తుంది.

# మండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకంపై చర్చ.. గందరగోళం



**క్రైం కౌంటర్ న్యూస్ :** అమరావతి, ఫిబ్రవరి 26: ఏపీ శాసనమండలిలో రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తీవ్ర చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరగడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేయడంపై వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి అచ్చెన్నాయుడు.. 'మీరు వేసిన ప్రశ్న ఏమిటి? మీరు మాట్లాడుతున్నది ఏమిటి?' అని మండిపడ్డారు. రాయలసీమ అంశంపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీ వాళ్లకు ఎక్కడుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారు' అని మంత్రి తీవ్రంగా విమర్శించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. 'ప్రశ్న వేసి రాజకీయాలు చేయడం ఏమిటి?' అని మండిపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు నిలిపివేయాలని 2020లో గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. '2020 సెప్టెంబర్‌లో ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నారో వైసీపీ సభ్యులకు తెలియదా?. 2023లో రాయలసీమ ఎత్తిపోతల పథకం కేవలం మంచినీటి కోసమేనని ఆనాటి ప్రభుత్వం చెప్పింది. 2020లోనే ఆనాటి ప్రభుత్వం ఎత్తిపోతల పథకం పనులు నిలిపివేసి చంద్రబాబు నాయుడిపై నెపం వేయడం ఏమిటి?. 2020లోనే పనులు నిలిపివేసిన ఆనాటి సీఎం జగన్‌ను మీరు ఎందుకు నిలదీయడం లేదు?' అని రామానాయుడు ప్రశ్నించారు.


'కేవలం గుంతలు తవ్వి రూ.900 కోట్లు నిధులు తీసుకున్నారు. రాయలసీమకు ఎవరు ద్రోహం చేశారో, ఎవరు న్యాయం చేశారో ప్రజలందరికీ తెలుసు. మేము గాలేరు - నగరి ద్వారా నీళ్లు తీసుకొచ్చాం. చివరకు.. పులివెందులకు నీళ్లు ఇచ్చే చిత్రావతి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేకపోయారు. తల్లికి కోక పెట్టనివాడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానని చెప్పినట్టు జగన్ పరిస్థితి ఉంది' అని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలతో వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. సభలో పరిస్థితి అదుపుతప్పడంతో మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు సభను వాయిదా వేశారు. కాసేపటికి తిరిగి ప్రారంభమైన సభలోనూ వైసీపీ సభ్యుల ఆందోళనలతో మరోసారి గందరగోళ పరిస్థితి ఏర్పడింది. తాము అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఉపన్యాసం ఇవ్వడం ఏంటని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ప్రశ్నకు సమాధానం చెప్పడం పూర్తి అయిందని ఛైర్మన్ చెప్పడంతో వైసీపీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వైసీపీ సభ్యులు నిరసనలకు దిగగా.. గందరగోళం నెలకొనడంతో సభను ఛైర్మన్ మళ్లీ వాయిదా వేశారు.

# సినిమా



## కొడవ సంప్రదాయంలో రష్మిక విజయ్ పెళ్లి.

టాలీవుల్ లవ్ బర్డ్స్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెళ్లి బంధంతో ఒక్కటయ్యారు. వీరిద్దరి వివాహం గురువారం ఉదయం ఉదయ్ పూర్ లోని ఐటీసీ హోటల్లో జరగింది. ఈ పెళ్లికి సినీప్రముఖులు, సన్నిహితులు హాజరైనట్లు సమాచారం. ఈ పెళ్లికి పూర్తి ప్రైవసీగా నో ఫోన్ పాలసీని సైతం అమలు చేశారు. ఇక మార్చి 4న హైదరాబాద్ లోని తాజ్ కృష్ణలో సినీ ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. ఇదిలా ఉంటే.. గురువార రష్మిక, విజయ్ మరోసారి పెళ్లి చేసుకోబోతున్నారు. ఉదయం తెలుగు సంప్రదాయంలో వివాహం జరగ్గా.. సాయంత్రం కర్ణాటకలోని కొడవ పద్ధతిలో పెళ్లి చేసుకోకున్నారు. కర్ణాటకలోని కొడగు (కూర్గ్ ) జిల్లాలో జన్మించింది రష్మిక. అక్కడి స్థానిక వారియర్ కమ్యూనిటీనే కొడవగా పిలుస్తారు. ఈ వర్గానికి చెందిన ప్రజల ఇళ్లల్లో పెళ్లిళ్లు ఎలా జరుగుతాయో తెలుసా ? అని సోషల్ మీడియాలో తెగ సెర్చ్ చేస్తున్నారు నెటిజన్స్.కొడవ ప్రజల సంస్కృతి, ఆహార్యం, వివాహ పద్ధతులు ఇతరులతో పోలిస్తే విలక్షణంగా ఉంటాయి. యువతీయువకులు తమ వర్గ సంప్రదాయాలు పాటిస్తూ పూర్వీకులను గౌరవిస్తూ పెళ్లి చేసుకుంటారు. మాములుగా జరిగే హిందూ వివాహాలకు భిన్నంగా కొడవ వెడ్డింగ్ ఉంటుంది. అగ్నిసాక్షిగా ఏడడుగులు నడుస్తూ ప్రమాణాలు చేసుకోవడం వంటిది ఏమీ ఉండదు. సుదీర్ఘంగా పెళ్లి మంత్రాలు వినిపించావు. ఈ ప్రక్రియ మొత్తంలో స్థానికతే కనిపిస్తుంది. అరటి ఆకుల్లో విందు, సంప్రదాయ అలంకరణలు ఈ ప్రత్యేక ఆకర్ణగా నిలిచాయి. ఈ వేడుకలో కుప్పస దుస్తులు, తలపాగ ధరించనున్నారు. యోధ సంప్రదాయానికి చిహ్నంగా పీచే కట్టి అనే కత్తి ధరించడం ముఖ్య ఆచారం. వధువు కోర్గి శైలిలో చీర కట్టడం ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తుంది.కొవడ మహిళలు తమ పైటకొంగును వెనక నుంచి ముందుకు వేస్తారు. ఇక వేడుక అంతా వలగ డ్రమ్ బీట్స్, పాటలతో వారియర్ నేపథ్యాన్ని గుర్తుచేసే నృత్యాలతో ఎలాంటి ఆర్భాటం లేకుండా సందడిగా సాగుతుంది. అలాగే గన్ సెల్యూట్స్ కూడా ఆ వేడుకలో భాగమే. అయితే ఇప్పుడు దానిని అనుసరించడం క్రమంగా తగ్గిపోతుంది. ఈ క్రమంలోనే గతంలో కొడవ పద్ధతిలో రష్మిక మంట్లాడిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరలవుతుంది.





## మిమ్మల్ని మీరు కాపాడుకోండిలా..

నేటి ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా గతంలో వృద్ధుల్లో ఎక్కువగా కనిపించే ఈ వ్యాధి, ఇప్పుడు యువతను కూడా కలవరపెడుతోంది. అయితే మనం తీసుకునే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకుని రోగ నిరోధక శక్తిని పెంచే 5 అద్భుతమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

చిలగడదుంపలు

చిలగడదుంపలు కేవలం రుచికరమైనవే కాదు, అద్భుతమైన పోషకాల గని. వీటిలో విటమిన్ ఞా, దీ6, జ తో పాటు బీటా–కెరోటిన్, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉ ంటాయి. ఇవి కడుపు, మూత్రపిండాలు, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఊదా రంగు చిలగడదుంపల్లో బ్లూబెర్రీస్ కంటే మూడు రెట్లు ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.

మొలకెత్తిన బ్రోకలీ

సాధారణ బ్రోకలీ కంటే మొలకెత్తిన బ్రోకలీ 10 నుండి 100 రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది. ఇందులో సల్ఫోరాఫేన్ అనే రసాయనం ఉంటుంది. ఇది కణితులకు రక్త ప్రవాహాన్ని అడ్డుకోవడమే కాకుండా, రొమ్ము మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది.గ్రీన్ టీ

ప్రతిరోజూ గ్రీన్ టీ తాగడం వల్ల శరీరానికి రక్షణ కవచం లభిస్తుంది. ఇందులో ఎపిగాల్లోకాటెచిన్–3–గాలెట్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది శరీరంలోని ఫ్రీ రాడికల్స్ అనే టాక్సిన్లను నాశనం చేస్తుంది. క్యాన్సర్ కణాలు ఇతర అవయవాలకు వ్యాపించకుండా అడ్డుకుంటుంది.

బీన్స్

అధిక ఫైబర్, ప్రోటీన్ కావాలనుకునే వారికి బీన్స్ ఉత్తమ ఎంపిక. వీటిలో ఉండే పీచు పదార్థం జీర్ణక్రియకు ఎంతో మేలు చేస్తుంది. క్రమం తప్పకుండా బీన్స్ తీసుకునే వారిలో రొమ్ము క్యాన్సర్ ప్రమాదం 28శాతం వరకు తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించడంలో ఇవి చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. క్యాన్సర్‌ను పూర్తిగా అడ్డుకోవడం మన చేతుల్లో లేకపోయినా ఈ ఆహారాలను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చు. సరైన ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామమే క్యాన్సర్ నివారణకు తొలి మెట్టు.



## బాత్రూమ్‌లో స్మార్ట్‌ఫోన్ అలవాటు ఉందా?

ప్రస్తుతం డిజిటల్ కాలం నడుస్తుంది. కొనదరికి ఉదయం నిద్ర లేవగానే టీ , కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అలా చేయకపోతే వారి దైనందిన దినచర్య లో మలవిసర్జన జరగదు. ఇలాంటి కొందరు సిగరెట్ కాలుస్తూ ఎక్కువ సమయం గడిపితే , మరికొందరు న్యూస్ పేపర్స్ చదువుతూ బాత్రూమ్లో ఎక్కువ సేపు ఉ ంటారు. అయితే, ఇప్పుడు ఇలాంటి వారితో పాటు టాయిలెట్‌కు వెళ్లినప్పుడు కూడా సోషల్ మీడియా (స్క్రోల్ చేయడం లేదా వీడియోలు చూడడం చాలా మందికి అలవాటైపోయింది. ఇది సాధారణంగా కనిపించినా, ఈ అలవాటు రాను రాను ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతుందని ఇపుణులు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అమెరికాలోని ఒక వైద్య పరిశోధనా సంస్థ చేసిన తాజా అధ్యయనంలో, టాయిలెట్‌లో ఎక్కువసేపు స్మార్ట్‌ఫోన్ ఉపయోగించే వారికి పైల్స్ (బవాసీర్) వచ్చే ప్రమాదం, ఫోన్ ఉపయోగించని వారితో పోలిస్తే సుమారు 46 శాతం ఎక్కువగా ఉంటుందని వెల్లడైంది. ఈ పరిశోధన 'సైంటిఫిక్ జర్నల్'లో ప్రచురించబడింది. వైద్యపరంగా పైల్స్ ను హేమరాయిడ్స్ అని అంటారు. ఇది మలద్వార ప్రాంతంలోని నరాలు ఉబ్బిపోవడం వల్ల కలిగే సమస్య. దీని కారణంగా నొప్పి, రక్తస్రావం వంటి సమస్యలు తలెత్తవచ్చు. దీర్ఘకాలం టాయిలెట్‌లో కూర్చోవడం పైల్స్‌కు ముఖ్య కారణాల్లో ఒకటిగా గుర్తించారు. పరిశోధకులు చెబుతున్న దాని ప్రకారం, టాయిలెట్‌లో కూర్చొని మొబైల్‌లో వీడియోలు చూడటం లేదా సోషల్ మీడియాలో గడపడం వల్ల సమయం ఎలా గడిచిపోతుందో తెలియదు. ఇలాంటి వారు అజ్ఞాతంగా ఎక్కువ సమయం గడుపుతున్నారట. వీరు తమకు తెలియకుండానే ఎక్కువసేపు కూర్చోవడం జరుగుతుంది. దీని వలన మలద్వార ప్రాంతంలోని నరాలపై ఒత్తిడి పెరిగి పైల్స్ సమస్య తలెత్తే అవకాశం అధికంగా ఉందని నిపుణులు చెబుతున్నారు.స్మార్ట్‌ఫోన్ ప్రతి ఒక్కరి రోజువారీ జీవితంలో ఒక ముఖ్య భాగంగా మారిపోయింది. ఉదయం లేవగానే, తినేటప్పుడు, ఖాళీ సమయంలో కూడా ఫోన్ ఉపయోగించడం సాధారణమైంది. ఈ క్రమమంలో జరిగిన అధ్యయనంలో భాగంగా 125 మంది రోగులను పరిశీలించారు. వీరిలో కొంతమంది కోలోనోస్కోపీ కోసం వచ్చినవారు ఉన్నారు. పరిశోధనలో వీరు టాయిలెట్‌లో ఎక్కువసేపు కూర్చోవడం వల్ల పైల్స్ ఉందని గుర్తించారు. కోలోనోస్కోపీ అనేది పెద్ద ప్రేగు (కోలోన్) మరియు మలద్వారం లోపలి భాగాన్ని పరీక్షించే వైద్య పరీక్ష. దినిబారిన పడకుండా ఉ ండాలంటే నిపుణుల సూచనల ప్రకారం టాయిలెట్‌లో అవసరమైనంత సమయం మాత్రమే గడపాలి. అదేవిధంగా మొబైల్ ఫోన్‌ను టాయిలెట్‌కు తీసుకెళ్లకుండా ఉ ండటం మంచిది. ఇలాంటి సమస్యతో బాధ పడుతున్నవారు ఫైబర్ అధికంగా ఉ న్న ఆహారం తీసుకోవడం, ఎక్కువ నీరు త్రాగడం మంచిదని నియమిత వ్యాయామం చేయడం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు.

## చెత్త రికార్డులో అభిషేక్..

టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్–8 దశలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌కు ముందు టీమిండియాకు అతిపెద్ద తలనొప్పి అభిషేక్ శర్మ ఫామ్‌నే. ప్రపంచ నంబర్–1 టీ20ఐ బ్యాట్స్‌మన్‌గా టోర్నీలోకి అడుగుపెట్టిన అభిషేక్, మొదటి మూడు మ్యాచ్‌ల్లో వరుసగా మూడు డక్స్‌తో తీవ్ర నిరాశపరిచాడు. యునైటెడ్ స్టేట్స్‌తో మ్యాచ్‌లో డక్‌తో ఖాతా తెరిచిన అభిషేక్, పాకిస్థాన్, నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌ల్లో కూడా సున్నాకే ఔట్ అయ్యాడు. దీంతో అతని ఆత్మవిశ్వాసం పూర్తిగా దిగజారింది. సూపర్–8లో దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో ఖాతా తెరిచినప్పటికీ కేవలం 15 పరుగులకే పరిమితమయ్యాడు.26 బంతుల్లో అర్ధ సెంచరీ చేసినా చేదు రికార్డు..

జింబాబ్వే బౌలర్లు అభిషేక్ శర్మను కట్టడి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో బరిలోకి దిగారు. మొదట్లో నెమ్మదిగా ఆడిన అభిషేక్, తొలి బౌండరీ తర్వాత పూర్తిగా గేర్ మార్చాడు. చెన్నై వేదికగా జరిగిన మ్యాచ్‌లో 26 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసి అభిమానులను ఉత్సాహపరిచాడు.

అయితే ఇది అతనికి ఒక చేదు రికార్డుగా కూడా మారింది. టీ20 ఫార్మాట్‌లో అతని రెండో అత్యంత నెమ్మదైన అర్ధ సెంచరీ ఇదే (26 బంతుల్లో 50). ఆసక్తికరంగా, అతని అత్యంత స్లో ఫిఫ్టీ కూడా జింబాబ్వేపైనే నమోదైంది. 2024లో హరారే వేదికగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో 33 బంతుల్లో 50 పరుగులు చేసి అప్పటివరకు అతని కెరీర్‌లో అత్యంత నెమ్మదైన ఫిఫ్టీగా నిలిచింది.

అంటే అభిషేక్ శర్మకు జింబాబ్వేపై చేసిన రెండు అర్ధ సెంచరీలే అతని కెరీర్‌లో అత్యంత నెమ్మదైన ఫిఫ్టీలు కావడం విశేషం. అయినప్పటికీ, వరుసగా విఫలమైన తర్వాత వచ్చిన ఈ ఇన్నింగ్స్ అతనికి ఆత్మవిశ్వాసాన్ని తిరిగి తీసుకొచ్చే కమ్‌బ్యాక్‌గా మారింది.

ఈ ప్రదర్శనతో అభిషేక్ మళ్లీ తన పాత ఫామ్‌లోకి వస్తాడని టీమిండియా ఆశిస్తోంది. సూపర్–8లో మిగిలిన మ్యాచ్‌ల్లో అతని బ్యాటింగ్ భారత్‌కు కీలకంగా మారనుంది.



## ఆ రికార్డును బద్దలు కొట్టిన అభిషేక్ శర్మ, సంజూ జోడీ..

టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ జింబాబ్వేతో జరిగిన కీలక మ్యాచ్‌లో అదిరిపోయే ఆరంభం చేసింది. ఓపెనర్లుగా బరిలోకి దిగిన సంజూ శాంసన్ – అభిషేక్ శర్మ జోడీ ఓపెనింగ్ వికెట్‌కు కొత్త రికార్డు నెలకొల్పింది. ఈ టోర్నీలో తొలిసారిగా భారత ఓపెనర్లు ఇంత దూకుడుగా బ్యాటింగ్ చేసి భారీ భాగస్వామ్యం నెలకొల్పారు.

ఇండియా జం జింబాబ్వే మ్యాచ్‌లో సంజూ శాంసన్ – అభిషేక్ శర్మల మధ్య 48 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. ఇది టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్ తరఫున ఇప్పటివరకు వచ్చిన అతిపెద్ద ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్. టోర్నీలో ముందుగా ఆడిన ఐదు మ్యాచ్‌ల్లో భారత ఓపెనర్లు ఇంత స్కోర్ కూడా సాధించలేకపోయారు. ఈ భాగస్వామ్యంతో పవర్‌ప్లేలో భారత్‌కు అదిరిపోయే ఆరంభం లభించింది.

సంజూ – అభిషేక్‌ల అత్యుత్తమ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్..

జింబాబ్వేతో మ్యాచ్‌లో 23 బంతుల్లో 48 పరుగులు జోడించారు. ఇందులో సంజూ శాంసన్ 15 బంతుల్లో 24 పరుగులు చేయగా, అభిషేక్ శర్మ 8 బంతుల్లో 17 పరుగులు చేశాడు. ముజరబానీ బౌలింగ్‌లో సంజూ ఔట్ కావడంతో ఈ ఓపెనింగ్ భాగస్వామ్యం ముగిసింది.27వ పరుగుకే రికార్డు బ్రేక్..

ఈ భాగస్వామ్యం మొత్తం 48 పరుగులకు చేరుకున్నప్పటికీ, 27వ పరుగుకే ఈ టోర్నీలో భారత్‌కు ఉన్న గత ఓపెనింగ్ రికార్డును దాటేశారు. అంటే ఇప్పటివరకు భారత ఓపెనింగ్ జోడీ ఎంతగా విఫలమైందో ఈ ఒక్క మ్యాచ్ స్పష్టంగా చూపించింది.

గత ఐదు మ్యాచ్‌ల కంటే భారీగా జింబాబ్వేపై ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్

ఈ జింబాబ్వే మ్యాచ్‌లో వచ్చిన 48 పరుగుల ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్, భారత్ గత ఐదు మ్యాచ్‌లలో ఓపెనర్లు చేసిన మొత్తం పరుగుల కంటే ఎక్కువ. గత ఐదు మ్యాచ్‌ల్లో భారత ఓపెనర్లు కలిపి కేవలం 34 పరుగులు మాత్రమే జోడించారు.

అభిషేక్ శర్మలో కనిపించిన మార్పు..

సంజూ శాంసన్ ఔట్ అయిన తర్వాత కూడా అభిషేక్ శర్మ క్రీజ్‌పై నిలబడి నిలకడగా ఆడాడు. గత నాలుగు ఇన్నింగ్స్‌లో కనిపించిన అభిషేక్ కంటే జింబాబ్వే మ్యాచ్‌లో పూర్తిగా భిన్నంగా కనిపించాడు. ఆ తర్వాత ఈశాన్ కిషన్‌తో కలిసి అభిషేక్ పవర్‌ప్లేలోనే భారత్ స్కోరును 80 పరుగుల వరకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ ఇన్నింగ్స్‌తో అభిషేక్ శర్మ తిరిగి తన పాత ఫామ్‌ను అందుకుంటున్నాడని అభిమానులు ఆశిస్తున్నారు.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com